ఆదివారం మే30

## ఇదిగో దినములు వచ్చుచున్నవి

యిర్మీయా 31:31-34 చదివి ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు ఇవ్వండి?

1. నిబంధనను పురికొల్పు వారెవరు?

..................................................................................................

2. ఎవరి ఆజ్ఞను గూర్చి ఇక్కడ మాట్లాడబడుచున్నది? ఈ ఆజ్ఞ ఏమిటి?

..................................................................................................

3. దేవునికి తన ప్రజలతో బాంధవ్యము కలిగి యుండాలనే విషయాన్ని ఏ వాక్యాలు నొక్కి చెప్పుచున్నవి?

..................................................................................................

4. తన ప్రజల యెడల దేవుడు చేసే ఏ కార్యము నిబంధన బాంధవ్యమునకు మూలాధారమవుతుంది?

..................................................................................................

నూతన నిబంధన ఇశ్రాయేలుతో సీనాయి పర్వతము మీద చేసిన పాత నిబంధన కన్నా విభిన్నమైనది కాదని చాలా స్పష్టముగా కనిపిస్తున్నది. వాస్తవానికి సీనాయి నిబంధన పాతదైపోవడము లేక పనికి రానిదై పోవడము వంటి సమస్య ఏమియులేదు. దానిలో ఉన్న సమస్య ఏమిటంటే ఆ నిబంధనను వారు మీరియున్నారు కాబట్టి సమస్య ఉత్పన్నమైనది (యిర్మీయా 31:32).

పై ప్రశ్నలన్నింటికి అక్కడ పేర్కొనబడిన 4 వాక్యాలలో జవాబులు కనబడుచున్నవి. అవి పాతనిబంధన యొక్క అనేక లక్షణాలు క్రొత్త నిబంధనలో కూడా ఉన్నవని ఆ వాక్యములు నిరూపించుచున్నవి. నూతన నిబంధన ఒక విధముగా నవీకరించబడిన లేక పునరుద్ధరించబడిన పాతనిబంధనే అని చెప్పవచ్చును. అది సంపూర్తి చేయబడిన లేక నెరవేర్చబడిన మొదటిదైయున్నది.

**యిర్మీయా 31:34 యొక్క చివరి భాగములో దేవుడు వారి దోషములను, పాపములను క్షమించెదనని తన ప్రజలకు చెప్పుచున్నాడు. మన హృదయముల మీద మరియు మనస్సులలో ఆయన ధర్మవిధులను వ్రాసెదను అని చెప్పుచున్నను హృదయము మీద వ్రాయబడిన ఏ ధర్మ విధులనైతే ఉల్లంఘిస్తున్నామో వాటిని సహితము క్షమించెదనని ఆయన చెప్పుచున్నాడు. ఈ భావములలో ఏమైనా వ్యతిరేకత లేక ఆందోళన కలిగించే విషయాలను మీరు చూస్తున్నారా? వారి హృదయములలోనే ధర్మశాస్త్ర విధులను గూర్చి వ్రాయబడును అని రోమా 2:15లో చెప్పడంలో గల అర్థమేమిటి? (మత్త 5:17-28).**

..................................................................................

..................................................................................

"ఏమైనప్పటికి పది ఆజ్ఞలు ముఖ్యముగా విశ్రాంతి దినమునకు చెందిన ఆజ్ఞ క్రొత్తనిబంధన క్రింద రద్దు చేయబడెను అనే వాదన సరియైనదేనా? పైన ఇవ్వబడిన వాక్యాలను ఆధారము చేసుకొని ఆ వాదనకు జవాబులివ్వండి. ఆ వాక్యాలలో రద్దు చేయబడినది" అనే భావము ఎక్కడైనా ఉన్నదా? అవే వాక్యములను ఆధారము చేసుకొని ధర్మశాస్త్రమునకు శాశ్వతత్వము ఉందని ఏవిధముగా బలపర్చగలవు?

**సోమవారం** **మే 31**

## హృదయము చేసే పని

యూదా యొక్క దక్షిణ రాజ్యము అంతం కాబోతున్న దశలో యూదా ప్రజలు బబులోను దేశమునకు బందీలుగా తరలించబడే సమయములో దేవుడు తన ప్రవక్తయైన యిర్మీయా ద్వారా ఒక క్రొత్త నిబంధనను ప్రకటించెను. ఈ తలంపు మొదటిసారిగ బైబిలులో ప్రకటించబడెను. అయితే ఇశ్రాయేలు యొక్క 10 గోత్రములు ఉత్తర రాజ్యమును నాశనము చేయబడబోవుచున్న సమయములో వేరొక నిబంధనకు సంబంధించిన తలంపును గూర్చి పేర్కొనడం జరిగింది. అయితే ఈసారి హోషేయ ద్వారా ఆ ప్రకటన చేయబడినది (హోషేయ 2:18-20).

**హోషేయ 2:18-20 చదువుడి. తన ప్రజలకు అక్కడ దేవుడు చెప్పినదానికి మరియు ఆయన యిర్మీయా 31:31-34లో చెప్పినదానికి మధ్య ఉన్న సరిపోయే విషయాలను గమనించండి. ఈ రెండింటికి సరిపోలే రూపకము ఏమైయుంది? నిబంధన యొక్క స్వభావమును గూర్చి మౌలికమైన భావమును గూర్చి అదేమి చెప్పుచున్నది?**

-----------------------------------------------

-----------------------------------------------

అపనమ్మకము మరియు తిరుగుబాటు స్వభావము వలన దేవుని యొక్క నిబంధన జనాంగము ఆయన యొక్క ప్రణాళికలకు ఆటంకములు కలుగజేయుచున్న సందర్భాలలో కూడా విశ్వాసులతో ఆయన చేసుకొనిన నిబంధన రద్దు కాలేదని ప్రకటించుటకు ఆయన తన ప్రవక్తలను పంపించేవాడు. ఇది వారి చరిత్రలో జరుగుచున్న ఆసక్తికరమైన విషయమే. వారు ఎంత తిరుగుబాటు దారులైనను అవిధేయులైనప్పటికి మతభ్రష్టులైపోయినను వారు గనుక మారుమనస్సు పొంది విధేయులైన యెడల ఆయన వాగ్దానములను పొందగోరినను, వారితో నిబంధన బాంధవ్యమును కొనసాగించుటకు దేవుడు తన సమ్మతిని ప్రకటించేవాడు.

**ఈ క్రింది వాక్యములను పరిశీలించండి. అవి ఒక క్రొత్త నిబంధనను ప్రకటించకపోయినా దాని వెనుక ఉన్న ఏ సూత్రాలను అవి చూపిస్తున్నవి?**

యెహెజ్కే 11:19 ..........................................................................

యెహెజ్కే 18:31 ..........................................................................

యెహెజ్కే 36:26 ..........................................................................

"నేను యెహోవానని ఎరుగు హృదయము"ను వారికిచ్చెదను (యిర్మి 24:7). 'నేను వారి శరీరములోనుండి రాతిగుండెను తీసివేసి వారికి మాంసపు గుండెను ఇచ్చెదను' అని చెప్పుచున్నాడు. 'నా యాత్మను మీయందు ఉంచెదను' అని కూడా చెప్పుచున్నాడు (యెహెజ్కే 36:27). దేవుని యొక్క ఈ పని క్రొత్త నిబంధనకు పునాది అయింది.

**"నాకొక నూతన హృదయము కావాలి. నా హృదయములో దేవుని ఆజ్ఞలు వ్రాయబడాలి. ప్రభువును ఎరుగు హృదయము నాకు కావాలి' అని ఎవరైనా నీ యొద్దకు వచ్చినచో అతనితో నీవేమి చెప్పెదవు?**

మంగళవారం జూన్ 1

## పాత మరియు క్రొత్త నిబంధనలు

**"విశ్రాంతి దినమును అపవిత్రపరచకుండ ఆచరించుచు నా నిబంధనను ఆధారము చేసికొనుచు యెహోవాకు దాసులై యెహోవా నామమును ప్రేమించుచు ఆయనకు పరిచర్య చేయవలెనని ఆయన పక్షమున చేరు అన్యులను నా పరిశుద్ధ పర్వతమునకు తోడుకొని వచ్చెదను. నా ప్రార్ధన మందిరములో వారిని ఆనందింపజేసెదను. నా బలిపీఠము మీద వారర్పించు దహన బలులును, బలులును నాకు అంగీకారములగును. నా మందిరము సమస్త జనులకు ప్రార్ధన మందిరమనబడును" (యెషయా 56:6,7).**

"నేను ఇశ్రాయేలు గృహముతో" నా నూతన నిబంధనను చేసుకొందును అని దేవుడు చెప్పినట్లు యిర్మియా వ్రాస్తున్నాడు. అనగా కేవలం అబ్రహాము సంతానమైన యూదుల రక్తము నుండి వారికి జన్మించితేనే తప్ప మరెవ్వరికి నిబంధన వాగ్దానములు పొందే అర్హత లేదని దాని అర్ధమా?

దాని అర్ధము అది కాదు. చివరికి పాత నిబంధన కాలములో కూడా అది నిజము కాదు. హీబ్రూ జనముగా లేక దేశముగా నిబంధన వాగ్దానములు పొందుటకు అర్హులని చెప్పడం నిజమే. అయితే ఆ విధముగా పేర్కొనడంలో ఇతర ప్రజలు వాటిని పొందే హక్కు లేదని కాదు దాని భావము. వాస్తవానికి యూదులేమి లేక అన్యజనులేమి ఆ వాగ్దానములలో పాలుపంచుకొనుటకు ఆహ్వానితులే. అయితే వారు కూడా నిబంధనలో ప్రవేశించుటకు సమ్మతించవలసియున్నది. నేడు కూడా ఆ విధంగా జరుగనైయుంది.

**యెషయా గ్రంథములోని ఆ వాక్యాలను చదవండి. యెహోవా దేవునిని వెంబడించగోరిన వారి ముందుంచబడిన షరతులేమిటి? దేవుడు ఆనాడు వారిని అడిగిన**

**వాటికిని మరియు నేడు మనలను అడుగుచున్న వాటికిని నిజమైన తేడా ఉన్నదా? మీ జవాబును వివరించండి.**

క్రొత్త నిబంధన మరియెక్కువైనదైనప్పటికి పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన యొక్క మౌలిక నియమావళిలో నిజముగా ఎటువంటి తేడా లేదు. కృప ద్వారానే అదే విధముగా అదే దేవుడు రక్షణను అనుగ్రహిస్తున్నాడు (నిర్గమ 34:6; రోమా 3:24). ఏ జనులైతే విశ్వాసముతో వారి పాపములనిమిత్తమై క్షమాపణ కోరుకుంటారో దాని ద్వారా వచ్చే వాగ్దానములకు వారు కూడా అర్హులైయుంటారని (యిర్మి 31:3,4, హెబ్రి 8:12) అని దేవుడు చెప్పుచున్నాడు. ఆయనతో విశ్వాస బాంధవ్యము కలిగియుండి, వారు యూదులైనను లేక అన్యులైనను ఆయనను అనుసరించి నడుచుకొనిన యెడల వారి హృదయములలో ఆయన ఆజ్ఞలను వ్రాసెదనని అదే దేవుడు చెప్పుచున్నాడు (యిర్మియా 31:33; హెబ్రీ 8:10).

క్రొత్త నిబంధనలో యూదులు యేసుక్రీస్తును గూర్చిన సువార్తను అంగీకరించిన వారు ఆయన కృపను పొందిరి. కొంత కాలము వరకు సంఘమునకు వారే గుండె కాయవంటి వారు. కృప ద్వారా ఎన్నిక చేయబడిన శేషించబడిన వారుగా ఉన్నారు. (రోమా 11:5) అదే సమయములో యూదులు వారి హృదయములను కఠినపర్చుకున్నారు (రోమా 11:7). అయితే అన్యులు ఏ జాతివారైనా మొదట నమ్మనివారు సువార్తను అంగీకరించుట వల్ల దేవుని యొక్క నిజమైన ప్రజలలోకి అంటుకట్టబడి విశ్వాసుల గుంపులో చేర్చుకొనబడిరి (రోమా 11:13-24). ఆ కాలమందు అన్యజనులు క్రీస్తుకు విశ్వాసులై యుండి ఇశ్రాయేలీయులతో సహవీరులు కాక వాగ్దాన నిబంధన లేని పరజనులుగా ఉన్న వారిని (ఎఫెసి 2:12) క్రీస్తు రక్తము ద్వారా దేవుని చెంతకు చేర్చబడిరి. ఏ దేశ వాసులైనా, ఏ జాతివారైనా క్రీస్తు క్రొత్త నిబంధనకు మధ్యవర్తియైయున్నాడు.

**బుధవారం** **జూన్ 2**

## మరియెక్కువైన నిబంధన (హెబ్రీ 8:6)

పాత, క్రొత్త నిబంధనలు మౌలిక విషయాలలో రెండూ సమానముగానే ఉన్నాయి అని నిన్నటి పాఠములో చదివాము. మన పాపాలను క్షమించే దేవునియందు విశ్వాసముంచుట వలన ఆయన కృప ద్వారా రక్షింపబడతాము అనునది ప్రాముఖ్యమైన విషయము. అంతేగాని రక్షింపబడుటకు మనలో యోగ్యత ఉన్నదని కాదు. మనము పొందే పాపక్షమాపణ ద్వారా దేవునితో మనకు బాంధవ్యము ఏర్పడుతుంది. తద్వారా ఆయనకు పూర్తిగా సమర్పించుకొనుటకు ఆయనయందున్న విశ్వాసము మరియు విధేయత మనలను నడిపిస్తాయి.

అయితే హెబ్రీయులకు వ్రాయబడిన పత్రికలో క్రొత్త నిబంధనను మరియెక్కువైన నిబంధనగా పేర్కొనడం జరిగింది. దాని అర్థము ఏమైయున్నదో ఎట్లు గ్రహించగలము? ఒక నిబంధనకు మించి మరొక నిబంధన ఏవిధముగా మెరుగైయుంటుంది?

**పాతనిబంధన వైఫల్యము చెందుటకు పొరపాటు ఎక్కడున్నది? (హెబ్రి 8:7,8).**

.........................................................................................................

.........................................................................................................

పాత నిబంధన వైఫల్యము చెందుటకు ఆ నిబంధనే దానంతట అది కారణము కాలేదు గాని ప్రజలు దానిని విశ్వాసముతో అవగాహన చేసుకొనుటలో వైఫల్యము చెందుట వలన ఆ పరిస్థితి ఏర్పడినది (హెబ్రీ 4:2). పాత నిబంధన కన్నా క్రొత్త నిబంధన ఎక్కువైనదిగా ఎంచబడుటకు కారణం పాత నిబంధనలో క్రీస్తును జంతువుల బలి యర్పణల ద్వారా బయలుపర్చితే, క్రొత్తనిబంధనలో యేసుక్రీస్తు తానే తన మరణము ద్వారా నిజముగా బయలుపర్చుకొని ప్రధాన యాజకుని సేవలో ప్రవేశించి యున్నాడు. దీనిని లోతుగా పరిశీలించినట్లయితే పాతనిబంధనలో అనుగ్రహించబడిన రక్షణనే క్రొత్త నిబంధనలో కూడా అనుగ్రహించబడుచున్నది. పతనమైన మానవ జాతి యెడల దేవునికున్న ప్రేమ, క్రీస్తు చూపిన ప్రేమయందు నెరవేరినది, పాతనిబంధనలో క్రీస్తును చిహ్నముల మాదిరి రూపములో భూమిమీద ఏర్పాటు చేయబడిన గుడారపు సేవలో చూపించియుండగా, క్రొత్త నిబంధనను క్రీస్తు యొక్క పాపరహితమైన జీవితము, ఆయన మరణము మరియు ప్రధాన యాజకుని పరిచయము ద్వారా నిజమైన రక్షకునితో నెరవేరియున్నది (హెబ్రీ 9:8-14).

ఇప్పుడు చిహ్నములు, మాదిరులు, ఉపమానములు బదులు యేసు తానే స్వయముగా మన పాపముల నిమిత్తమై వధింపబడిన గొఱ్ఱెపిల్లవలె తన రక్తములో బంధించుటయేగాక (హెబ్రీ 9:12). పరలోకపు గుడార సేవలో మన ప్రధాన యాజకుడుగా మన పక్షమున సేవ చేయుచున్నాడు (హెబ్రి 7:25). ఆయన అనుగ్రహించే రక్షణ పాత, క్రొత్త నిబంధనలో ఒకటేయైనను క్రొత్త నిబంధనలో ఆయనే స్వయముగా తనను బయలుపర్చుకొనుట వలన అది శ్రేష్టమైన నిబంధనగా ఎంచబడెను.

**హెబ్రి 8:5, 10:1లో పాతనిబంధనలో గుడారపు సేవను వివరించుటకు ఏ మాటను గ్రంథకర్త వాడియున్నాడు. ఆ మాట ప్రకారము క్రొత్త నిబంధన మరి ఎక్కువైనదిగా అర్థము చేసుకొనుటకు ఏవిధంగా సహాయపడును?**

గురువారం  జూన్ 3

### క్రొత్త నిబంధన యాజకుడు

పరలోకపు గుడారములో మన ప్రధాన యాజకుడైన యేసుని సేవలను గూర్చి

హెబ్రీ పుస్తకము నొక్కి చెప్పుచున్నది. నూతన నిబంధనలోని హెబ్రీ పత్రికలో చాలా స్పష్టముగా వివరించబడిన క్రొత్త నిబంధనకు క్రీస్తు మన ప్రధాన యాజకుడైయున్నాడని గ్రహించగలము. ఇదేదో అనుకోకుండా సంభవించినది కాదు. క్రీస్తు యొక్క పరలోకపు సేవలు చాలా వివరముగా క్రొత్త నిబంధన వాగ్దానములతో ముడిపడి ఉన్నాయి.

పాత నిబంధన సత్యములు భూమి మీద పాతనిబంధన కాలములో ఏర్పాటు చేయబడిన గుడారపు సేవలను ఆధారము చేసుకొని బోధించబడెను. అది బలులు మరియు మధ్యవర్తిత్వమును కేంద్రముగా చేసుకొని పనిచేసినది. జంతువులు వధింపబడెను మరియు వాటి రక్తమును యాజకుల ద్వారా మధ్యవర్తిత్వము చేయుటకు ఉపయోగించబడెను. ఇవన్నియు కూడా యేసునందు మాత్రమే కలుగు రక్షణకు చిహ్నములుగా ఉన్నవి. వాటియందు లేక వాటి ద్వారా రక్షణ కలుగదు.

**హెబ్రీ 10:4 చదువుడి. వధింపబడిన ఆ జంతువులలో ఎందువలన రక్షణను కనుగొనలేము? రక్షణను అనుగ్రహించుటకు జంతువు యొక్క మరణము ఎందువలన సరిపోదు?**

..................................................................................................

..................................................................................................

బలులను అర్పించుట, వాటిని ఆధారము చేసుకొని యాజకులు నిర్వహించే సేవలన్నియు క్రీస్తు యందు నెరవేరినవి. క్రొత్తనిబంధనకు ఆధారమైన రక్తమును చిందించుటకు యేసు బలియాయెను. సీనాయి నిబంధన మరియు దానికి సంబంధించిన బలులు, యాగములు పాతవి లేక నిరర్ధకమగునట్లు క్రీస్తు రక్తము క్రొత్త నిబంధనను ధ్రువపరచి ఆమోదించింది. నిజమైన బలియాగము ఒక్కసారే అందరి కొరకు చేయబడెను (హెబ్రి 9:26) ఒక్కసారి క్రీస్తు మరణము పొందుట వలన, ఇక జంతువులు వధింపబడుట అనే అవసరము తీరిపోయింది. ఈ భూలోక సంబంధమైన గుడారపు సేవల యొక్క అవసరము తీరిపోయింది.

**మత్తయి 27:51 చదువుడి. యేసు మరణించినపుడు భూమి మీదున్న గుడారపు (దేవాలయము) యొక్క తెర ఏవిధంగా చినిగెనో ఈ వాక్యము సూచిస్తుంది. ఆ సంఘటన ద్వారా భూలోక గుడారపు సేవలు రద్దయినవని ఎట్లు అర్ధము చేసుకొనగలము?**

..................................................................................................

..................................................................................................

జంతువులను బలియర్పించుట మరియు ప్రజల పక్షమున యాజకులు (లేవీయులు) నిర్వహించిన సేవలు ఒకదానికొకటి ముడిపడియున్నవి. అయితే ఒక్కసారి బలులర్పించుట

నిలిపివేయబడినపుడు యాజకుల యొక్క సేవలు కూడా అవసరము లేకుండా పోయాయి. సమస్తమును యేసునందు నెరవేరియున్నవి. ఆయన చిందించిన తన సొంత రక్తముతో పరలోకపు గుడారములో యేసు తన పరిచర్యను చేస్తున్నారు (హెబ్రీ 8:1-5). క్రీస్తు తన సొంత రక్తమును చిందించి పరలోకములో మన పక్షమున ప్రధాన యాజకుడుగా సేవలు అందించుచున్నాడని హెబ్రి పుస్తకము నొక్కి చెపుతుంది (హెబ్రి 9:12) క్రొత్త నిబంధనలో ఉన్న నిరీక్షణకు, వాగ్దానమునకు ఇది పునాదియైయున్నది.

**మన పక్షముగా ఇపుడు కూడా యేసు తన రక్తముతో సేవను నిర్వహిస్తున్నాడు అనే విషయాన్ని నీవెట్లు అర్ధము చేసుకొనగలవు? రక్షణను గూర్చి అది నీకు ఎట్టి నమ్మకము మరియు హామీని కలుగజేయుచున్నది?**

**శుక్రవారం** **జూన్ 4**

**అదనపు అధ్యయనము**

రొట్టె మరియు ద్రాక్షరసమును తన శిష్యులతో పంచుకున్నపుడు ఆయన వారి విమోచకుడైయున్నాడని క్రీస్తు వారికి వాగ్దానము చేసెను. ఎందరైతే ఆయనను స్వీకరిస్తారో వారందరు దేవుని పిల్లలగునట్లు క్రీస్తుతో కూడా సహవారసులగునట్లు ఆయన క్రొత్త నిబంధనకు కట్టుబడియున్నాడు. ఈ నిబంధన ద్వారా ఈ జీవితములోను, రాబోవు జీవితమునకు సంబంధించిన ప్రతి ఆశీర్వాదము అనుగ్రహింపబడును. క్రీస్తు యొక్క రక్తము ద్వారా ఈ నిబంధన ధృవీకరించబడినది. పతనమైన మానవ జాతి యావత్తుకు వ్యక్తిగతముగా ప్రతి శిష్యుని కొరకు క్రీస్తు తన ప్రాణమును అర్పించెనని తెలియజేయుటకు ఆ పరిశుద్ధ సంస్కారము ఆయన స్థాపించెను - ఎలెన్ జి వైట్, యుగయుగముల అభీష్టము, పుట 659.

ఈ సమాధానమనే నిబంధన ద్వారా పాపి తన పాపాలనిమిత్తమై పశ్చాత్తాపము చెందిన యెడల వారికి కృప ద్వారా క్షమాపణ మెండుగా లభిస్తుందనే ఒక ప్రాముఖ్యమైన విషయము ఈ నిబంధనలో దాగియున్నది. “నేను వారి దోషముల విషయమై దయ కలిగి వారి పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసికొననని ప్రభువు సెలవిచ్చుచున్నాడు” (హెబ్రి 8:12).

“ఈ విధముగా రక్షణ సువార్తను గూర్చి పరిశుద్ధాత్మ వివరించెను. దేవుడు న్యాయమును తప్పి పాపి యెడల తన కృపను చూపిస్తాడా? లేదు. దేవుడు తన ఆజ్ఞలను తానే ఉల్లంఘించడు. క్రొత్త నిబంధన క్రింద పరిశుద్ధమైన విధేయత చూపించవలసియున్నది. పాపి తన పాపముల నిమిత్తమై పశ్చాత్తాపము చెందినయెడల అతడు లేక ఆమె క్షమాపణను

కనుగొనును. పాపి పక్షమున క్రీస్తు చేసిన బల్యర్పణ ద్వారా అతనికి క్షమాపణ లభించును. ఆజ్ఞలను మీరిన యెడల శిక్ష విధింపబడును. కాబట్టి ఆజ్ఞలు శిక్షను కోరుతూ ఉంటాయి. అయతే క్రీస్తు వాటి యొక్క అభ్యర్ధనను, మారుమనస్సు పొందిన పాపి పక్షమున నెరవేర్చెను గనుక పాపికి ఇప్పుడు క్షమాపణ లభించును" ఎలెన్ జి వైట్, దేవుని యొక్క ఆశ్చర్యమైన కృప, పుట 138.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. రాతి పలకల మీద కన్నా హృదయము లోపల ఆజ్ఞలు వ్రాయబడిన యెడల కలిగే ఉపయోగమేమిటి? దేనిని త్వరగా మరచిపోయే ప్రమాదమున్నది?
2. మానవ జాతి పాపములో పడినప్పటి నుండి సత్యము అనేక రూపాలలో బయలుపర్చబడుచున్నను యేసు ద్వారా మాత్రమే రక్షణ దొరకును. ఆ విధముగా నిబంధనలు పనిచేయవా?
3. ఎలెన్ జి వైట్ చెప్పినట్లు "పరిపూర్ణమైన విధేయత" నిబందన బాంధవ్యములో అవసరమైయున్నదనుటలో ఆమె అర్ధము ఏమిటి? ఎవరు మాత్రమే పరిపూర్ణమైన విధేయతను చూపించగలిగారు? మన నుండి ఆజ్ఞలు కోరే శిక్షను ఆ విధేయత ఏవిధముగా జవాబు యిచ్చింది.

## పాఠము యొక్క సారాంశము

రక్షణ ప్రణాళిక విషయములో క్రొత్తనిబంధన ఎక్కువ గొప్పది. ఎక్కువ పరిపూర్ణమైనది మరియు మరియెక్కువైనదైయుంది. దానిలో పాలు పంచుకొనే మన హృదయముల మీద వ్రాయబడిన ధర్మవిధులకు విశ్వాసము ద్వారా విధేయతను చూపించగల్గుదుము.

❖❖❖